మాట తప్పని నేత జగన్


రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం(వెంకటగిరి): మాట తప్పని నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎస్‌జేఆర్ భవనంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై వెంకటగిరి రూరల్ మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ కన్వీనర్లు, మండల ముఖ్యనేతలు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎన్ సురేష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కే శ్రీనివాసులురెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, నేతలు సతారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, సర్పంచ్‌లు గురుప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

గూడూరురూరల్: దసరా ఉత్సవాల్లో భాగంగా గూడూరులోని పాతబస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ కృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో ఈనెల 21, 23, 23 తేదీల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21వ తేదీన భరత నాట్య ప్రదర్శనలు, 22వ తేదీన జబర్దస్త్ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 23వ తేదీన గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం మాజీ చైర్మన్ బీ శ్రీనివాసులు పాల్గొన్నారు.


సూళ్లూరుపేట రూరల్: సరస్వతీ అలంకారంలో చెంగాళమ్మ


రాపూరు: సంతానలక్ష్మి అలంకరణలో ఆదిలక్ష్మీదేవి


దక్కిలి: సరస్వతీదేవిగా పార్వతీదేవి


చిల్లకూరు: సరస్వతిదేవిగా ఆదిలక్ష్మి


వెంకటగిరిరూరల్: సరస్వతీ దేవిగా మందనాంచారమ్మ

విద్యాప్రదాయని.. వీణాపుస్తకధారిణి

పరాశక్తి ఐదు రూపాల్లో సరస్వతి ఒకరు. ఆమె చదువులనే కాదు.. సర్వశక్తి సామర్థ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని దేవీ భాగవతం చెబుతోంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ఆలయాల్లో అమ్మవార్లు దవళ వస్త్రాలతో రాయంచపై విహరిస్తూ వీణాపాణిగా అలంకరించారు. అమ్మవారి శాంత రూపాన్ని భక్తులు దర్శించుకున్నారు. -సాక్షి నెట్‌వర్క్


నాయుడుపేటటౌన్: సరస్వతీదేవిగా పోలేరమ్మ


వాకాడు: సరస్వతీదేవిగా నాగార్పమ్మ


గూడూరురూరల్: సరస్వతీదేవి అలంకారంలో రాజరాజేశ్వరి


రాపూరు: సరస్వతిదేవిగా అంకమ్మతల్లి



వెంకటగిరి రూరల్: చదువుల తల్లిగా కాత్యాయనీదేవి, కన్యకా పరమేశ్వరి


చిట్టమూరు: సరస్వతిగా కామాక్షీదేవి


సైదాపురం: లలితాదేవిగా బాలాత్రిపురసుందరి





జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య భద్రత

కోట: జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ భవానీ కోరారు. తిన్నెలపూడిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. తహసీల్దార్ పద్మావతి, వైద్యాధికారి నాగరాజు, సర్పంచ్ శ్రీదేవి, నేతలు సురేంద్ర రెడ్డి, పెంచలయ్య, సుధారెడ్డి పాల్గొన్నారు.

మిట్టాత్మకూరులో..

గూడూరురూరల్: మండలంలోని మిట్టాత్మకూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ యల్లా మమతమ్మ, నాయకులు శ్రీనివాసులురెడ్డి, డాక్టర్లు లీలాకృష్ణ, జ్యోతి, శ్రావ్య, స్రవంతి పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం

పెళ్లకూరు: ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేశారని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పునబాకలో జగనన్న సురక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, సర్పంచ్ చిత్ర, ఎంపీటీసీ సభ్యుడు కుమారస్వామి, నాయకులు కృష్ణయ్య, లింగమనాయుడు, మురళి, మల్లిరెడ్డి పాల్గొన్నారు.


కోట: కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

పోలిరెడ్డిపాళెంలో..

దొరవారిసత్రం: పోలిరెడ్డిపాళెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ రఘురావయ్య, వైద్యులు యామినికృష్ణ, అఖిల, చైతన్య పాల్గొన్నారు.

మెరుగైన వైద్యమే లక్ష్యం

సైదాపురం: నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు రామ్‌గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గులించెర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. నేత మాలకొండారెడ్డి, సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సుమతి పాల్గొన్నారు.


పెళ్లకూరు: కిట్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

సద్వినియోగం చేసుకోండి

చిల్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నిర్మలాదేవి కోరారు. మండలంలోని నెలబల్లిరెట్టపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ మాణిక్యం, ఉప సర్పంచ్ ఏ రమేష్‌రెడ్డి, నాయకులు కే రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.



విశ్వశాంతి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

రాపూరు: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెంచలకోనలోని మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో శుక్రవారం లలితాంబికాదేవికి ప్రత్యేక హోమాలు, పూజలు చేశారు. రాత్రి గణేష్ , నవ గ్రహశాంతి , రుద్ర, గాయత్రీ హోమాలు, కుంకుమార్చన సేవ, దర్బారుసేవ, పల్లకిసేవ, ఊంజల్‌సేవ నిర్వహించారు.


పూజల్లో పాల్గొన్న విజయేశ్వరీదేవి

మండల కేంద్రానికి చేరిన వంట సామగ్రి

దక్కిలి: జగనన్న గోరుముద్ద (మధ్యాహ్న భోజనం) పథకానికి సంబంధించిన కొత్తగా వంట సామగ్రి శుక్రవారం మండలానికి చేరిందని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని 72 ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తయారీ చేసే నిర్వాహకులకు రూ. 6లక్షలు విలువ చేసే వంట సామగ్రి వచ్చిందన్నారు.

దక్కిలి (బాలాయపల్లె): బాలాయపల్లె మండలంలో 69 ప్రభుత్వ పాఠశాలలకు వంట సామగ్రిని ప్రభుత్వం అందజేసినట్లు ఇన్‌చార్జి ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

చిట్టమూరు: ప్రభుత్వం అందజేసే రాయితీ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి సురేంద్ర అన్నారు. ఆరూరు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

సొసైటీలు బలోపేతం

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సొసైటీలను బలోపేతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ సొసైటీల సభ్యులకు ప్రభు త్వం చేప పిల్లలను అందజేస్తుందని చిల్లకూరు ఎఫ్‌డీఓ రఘుబాబు తెలిపారు. మండలంలోని రామారెడ్డిపాళెం చెరువులో నీటి శాతాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు.

నగదు మాయంపై ఫిర్యాదు

కోట: విద్యానగర్‌కు చెందిన మీ–సేవ కేంద్రం నిర్వాహకుడు మోహన్ సైబర్ క్రైమ్‌పై శుక్రవారం ఎస్‌ఐ పుల్లారావుకు ఫిర్యాదు చేశాడు. ఫోన్‌కు మెసే జ్ రావడంతో బ్యాంక్ మెసేజ్ అనుకుని ఓపెన్ చేసి ఓటీపీ చెప్పడంతో వెంటనే ఖాతాలో ఉన్న రూ.33 వేలు మాయమైనట్లు తెలిపాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు.

మూడు హిటాచీల సీజ్

సైదాపురం: అక్రమంగా ఖనిజ సంపద తవ్వుతున్న మూడు హిటాచీలను జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడీ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశారు. సైదాపురం పంచాయతీ పరిధిలో అక్రమంగా ఖనిజ సంపద తవ్వుతున్న మూడు హిటాచీలను సీజ్ చేశారు.

సమస్యలపై తక్షణమే స్పందించాలి

వాకాడు: మండలంలోని ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఎంపీపీ కే అనుసూయమ్మ అధ్యక్షతన జరి గిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షు డు కే దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్ రామకృష్ణ, జమిన్‌కొత్తపాళెం ఉపసర్పంచ్ ఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడు తూ పాదుపు గ్రూపుల్లో పలు సమస్యలు నెలకొన్నాయన్నారు. కల్లూరు సర్పంచ్ డీ భాస్కర్‌రెడ్డి పాదుపు, అలాగే రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు.

విద్యుత్ మోటారు చోరీ

పెళ్లకూరు: మండలంలోని పునబాక గ్రా మానికి చెందిన మల్లిరెడ్డి వ్యవసాయ పొలాల్లోని విద్యుత్ మోటారుని గురువారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యా దు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

వెంకటగిరిరూరల్: రైతులు ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని ఏడీఏ నాగార్జున సాగర్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నేదురుమల్లితో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడి భేటీ

వెంకటగిరిరూరల్: వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని మండలంలోని కుప్పంపల్లి మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పి రామకృష్ణయ్య, కార్యదర్శి సోమిరెడ్డి, డైరెక్టర్లు శుక్రవారం వెంకటగిరిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న రామకృష్ణ



